

మహబూబాబాద్‌లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మహిళలు
- భక్తులతో సందడిగా మారిన ఆలయాలు

8

రాహుల్‌గాంధీని విమర్శించే హక్కు కవితకు లేదు

- రాజకీయ భవిష్యత్ ఇచ్చిన కాంగ్రెస్‌పై విమర్శలా?
- బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోదీపై ఒత్తిడి పెంచాలి
- మానుకోట ఎంపీ బలరాంనాయక్



మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్

మహబూబాబాద్, ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి) : ఏఐసీసీ అగ్ర నేత రాహుల్‌గాంధీని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్య క్షురాలు మాలోతు కవి తకు లేదని ఎంపీ బల రాంనాయక్ అన్నారు. శుక్రవారం మానుకోట విలేకరులతో ఫోన్‌లో ఆయన మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ ప్రకటించి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో బీసీ కులగ ణన చేసి, అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు విమ ర్శలు చేయడంలో అర్థం లేదన్నారు. బీజేపీకి పరోక్షంగా సహకరిస్తున్న బీఆర్‌ఎస్ నేతలకు బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ల అంశంపై ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. న్యూఢిల్లీ ధర్నాలో వివిధ పార్టీల నుంచి ఎంపీలు పాల్గొని తమకు మద్దతు పలికారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ పట్ల బీఆర్ ఎస్ వైఖరి ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ భవిష్యత్ నిచ్చిన కాంగ్రెస్‌పై మాలోతు కవిత విమర్శలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పుణ్యామా అని రెడ్యానాయక్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, మాలోతు కవిత ఎమ్మెల్యేగా అవకాశం దక్కిం దని చెప్పారు. మరోక సారి రాహుల్‌గాంధీపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.



దొడ్డు బియ్యం బుక్కిందెవ్వరు..?

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

గోదాముల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం మాయం

- గత ఏప్రిల్ నెలలో 25వేల మెట్రిక్ టన్నుల నిల్వలుగా గుర్తింపు
- ప్రస్తుతం 9వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నట్లుగా నివేదికలు
- రూ.42కోట్ల విలువ చేసే మిగతా 14వేల టన్నుల బియ్యం ఏమైనట్టో?
- పందికొక్కులు తిన్నాయా..? అక్రమార్కులు మాయం చేశారా..?
- దొడ్డు బియ్యం నిల్వలపై ఐదు నెలలుగా ఏటు తేల్చని ప్రభుత్వం
- మిగిలిన బియ్యాన్నైనా వేలం వేస్తే సర్కారుకు అదాయం

గోదాముల్లో నిల్వచేసిన దొడ్డు బియ్యం అక్రమా లకు ఆహారంగా మారుతున్నాయి. నిల్వ చేసిన బియ్యంపై అధికారుల లెక్కలు అనేక అనుమానాలకు దారితీస్తున్నాయి. గత ఏప్రిల్ నెల నుంచి ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అయితే అప్పటికే ఏప్రిల్ నెల కోటా కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాకు విడుదలైన దొడ్డు బియ్యం గోదాముల్లో, స్టాక్ పాయింట్లల్లో, డీలర్ల వద్ద నిల్వ ఉన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు 25వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నట్లుగా అధికారులు ప్రభుత్వానికి మౌఖికంగా సమాచారం ఇచ్చారు. అయితే ప్రభుత్వం తాజాగా దొడ్డు బియ్యాన్ని వేలం వేయాలనే ఆలోచనతో మరోసారి నిల్వలపై పరిశీలన చేయిస్తే.. 9వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలే లెక్కలోకి వస్తున్నాయి. దీంతో మిగతా సుమారు 14వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఏమయ్యాయనే చర్చ జరుగుతోంది. పందికొక్కులు తిన్నాయా? లేక అక్రమార్కులు బుక్కారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

ప్రతీ నెల 21,184 మెట్రిక్ టన్నుల బియ్యం

పేదలకు రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేసే దొడ్డు బియ్యానికి ప్రభుత్వం బ్రేక్ వేసింది. గత ఏప్రిల్ నెల నుంచి పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. దీంతో రేషన్ షాపుల్లో సన్నబియ్యా నికి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 4,315 రేషన్ షాపులు ఉండగా, ప్రతీ నెల 11,32,178 రేషన్‌కార్డు లపై 21,184 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. వానాకాలం కావటం తో ప్రకృతి విపత్తులు ఏర్పడేఅవకాశం ఉం డటంతో పంపిణీకి ఇబ్బందులు ఎదు రు కావద్దని ప్రభుత్వం జూలై, ఆగస్టు, సె ప్టెంబరు నెలల బియ్యాన్ని ఒకేసారి లబ్ధి దారులకు పంపిణీ చేసింది. సన్న బియ్యం కావటంతో (మిగతా 7వ పేజీలో)

జిల్లా	రేషన్ షాపులు	కార్డులు	నెల బియ్యం కోటా	దొడ్డుబియ్యం నిల్వ
వరంగల్	509	2,66,674	4,977ఎం.టీ	1,020ఎం.టీ
హనుమకొండ	414	2,31,518	4,419ఎం.టీ	1,696ఎం.టీ
జనగామ	335	1,63,282	3,221ఎం.టీ	1,914ఎం.టీ
మానుకోట	558	2,40,543	4,602ఎం.టీ	1,234ఎం.టీ
భూపాలపల్లి	277	1,32,733	2,250ఎం.టీ	1,281ఎం.టీ
ములుగు	222	97,427	1,715ఎం.టీ	1,809ఎం.టీ
మొత్తం	4,315	11,32,178	21,184ఎం.టీ	8,954ఎం.టీ



మానుకోటలోని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులతో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ

ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలి

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ

మహబూబాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజల ఆరోగ్యానికి హాని కలి గించే ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలె క్టర్, అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ అన్నారు. మహబూబాబాద్ పట్ట ణంలో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. పట్టణంలోని పలు వార్డుల్లో పర్య టించి చెత్త సేకరణను, మార్కెట్, జంక్షన్ల ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ప్రతీరోజు వార్డులు, కూరగాయల మార్కెట్లు, జంక్షన్ల ప్రాంతాల్లో పారి శుధ్య పనులు నిర్వహించాలని సూచించారు.

మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంటనే తొలగించి, తడి, పొడి చెత్తను వేరుచేసి, సెగ్రిగేషన్ చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఆస్తి పన్నులు చెల్లించి పట్టణా భివృద్ధికి సహకరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జంక్షన్లు. అంతర్గత రోడ్ల నిర్మాణాలు, కాల్వల తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, శానిటరీ ఇన్‌స్పె క్టర్ కరుణాకర్ పాల్గొన్నారు.

చట్టబద్ధత ప్రకారమే పిల్లల దత్తత

8

జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి శిరీష

రాఖీ సందడి



మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు

- సొంతూళ్లకు ఆడపడుచులు
- మహిళా ప్రయాణికులతో కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులు
- పండుగకు రైళ్లలో పెరిగిన రద్దీ

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నా, చెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ పర్వ దినానికి ఆడపడుచులు సొంతూళ్లకు చేరుకుంటు న్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు మెట్టి నిళ్ల నుంచి పుట్టినింటికి చేరుకుంటున్నారు. ఆగస్టు 8న వరలక్ష్మీవ్రతం ఉండడంతో పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో 9న రాఖీ పండుగ కోసం ఒక్క రోజు ముందు గానే శుక్రవారం మహిళలు గ్రామాలకు చేరుకుంటున్నారు. ఈ నెల 8న వరలక్ష్మి వ్రతం, 9న రాఖీ పండుగ, 10న ఆదివారంతో వరు సగా 3 రోజులు సెలవులు రావ డంతో సొంతూ ళ్లకు పయనమ య్యారు. కొంత మంది ఉదయాన్నే బయలు దేరగా, మరి కొంతమంది మహిళలు వరలక్ష్మి వ్రతం పూర్తి చేసుకుని వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం నుంచి సాయం త్రం వరకు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, ఆర్టీసీ బస్సులు మహిళా ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మరో పక్క రైళ్లు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. మూడు రోజులు సెలవులు, రావడం, రాఖీ పర్వదినం ఉండడంతో అంతా పల్లె పాట బట్టారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టౌన్ ఎస్సై అలీ హుస్సైన్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు.

నేడు ఆర్యసమాజ మందిరంలో వేడుకలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని ఆర్యసమాజ మందిరంలో శనివారం రాఖీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు నారాయణ ప్రకాష్ లోయా శుక్రవారం తెలిపారు. పట్టణంలోని పతంజలి ప్రాణయోగ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో లోక కల్యా ణార్థం రాఖీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

కొత్తగూడ ఏజెన్సీలో పెద్దపులి సంచారం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌ఆర్వో వజహత్ హెచ్చరిక



పులి పాదముద్ర

కొత్తగూడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని కొత్తగూడ మండలం ఏజెన్సీలోని రాంపురం అడవుల్లో పెద్దపులి సంచరిస్తోం దని, సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌ఆర్వో వజహత్ శుక్రవారం హెచ్చరించారు. కొత్తగూడ మండలంలోని రాంపురం అడవిలో ఆవు కళేబరాన్ని గుర్తించిన గ్రామస్థులు భయాందోళనకు గురై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు.. ఆవు కళేబరం వద్దకు పశువైద్యాధికారి శ్రీకాంత్‌ను తీసుకువెళ్లి పంచనామా నిర్వహించారు. ఆపై ఆవు మృతి గల కారణాలను తెలుసుకునేందుకు చుట్టుపక్కల పరిశీలించారు. పెద్దపులి ఆవుపై దాడిచేసి చంపినట్లు అనవాళ్లు ఉన్నాయని అటవీశాఖ అధికారు లకు పశువైద్యాధికారి తెలిపారు. ఆ ప్రదేశంలో పులి అడుగులు అటవీశాఖ అధికారులు గుర్తించారు. రాంపురం అడవిలో పెద్దపులి సంచరిస్తోందని, సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, రాత్రివేళల్లో బయటకు రావొద్దని, అడవుల్లో తిరగవద్దని ఆయన హెచ్చరించారు.

29 మి.మీ. వర్షపాతం నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి) : జిల్లాలోని పలు మండలాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు 463.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున 29.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కొత్తగూడలో 10.4, బయ్యారంలో 7.4, డోర్నకల్‌లో 16.0, కురవిలో 40.0, మహబూబా బాద్‌లో 32.4, గూడూరులో 48.0, కేసముద్రంలో 56.6, నెల్లికుదురులో 43.4, నర్సింహులపేటలో 27.4, చిన్నగూడూరులో 78.4, మరిపెడలో 40.6, దంతాలప ల్లిలో 26.6, తొర్రూరులో 22.4, పెద్దవంగరలో 18.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



కేసముద్రంలో దగ్ధమైన రైల్వే క్యాంపింగ్ కోచ్

- అప్రమత్తతతో నలుగురు సిబ్బందికి తప్పిన ప్రాణాపాయం
- అగ్నిప్రమాదంలో మూడుసార్లు స్వల్ప పేలుళ్లు
- కోచ్‌లో నిల్వ ఉన్న ఎనిమిది ఆయిల్ డ్రమ్ములు
- ప్రమాదంపై త్రిసభ్య కమిటీ

7

కేసముద్రం రైల్వేస్టేషన్ కొత్త ట్రాక్‌పై దగ్ధమవుతున్న క్యాంపింగ్ కోచ్

దుండగులా? బంధువులా??

- తమ్మడపల్లి(ఐ)లో తల్లీకూతుళ్ల దారుణ హత్య
- ఇంట్లో ఒంటరిగా ఉంటూ జీవనం
- అస్తి కోసమే హత్య చేసి ఉండొచ్చని అనుమానం
- అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘటన
- తెల్లవారిన తర్వాత వెలుగుచూసిన దారుణం



హత్యకు గురై మంచంలో పడి ఉన్న తల్లి తుమ్మ అన్నమ్మ మృతదేహం



ఆరుబయట చెట్టు వద్ద రక్తపు మడుగులో పడి ఉన్న కుమార్తె గాలి రాణి మృతదేహం

జఫర్‌గడ్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది.. తెల్లవారేసరికి తల్లి, కూతురు దారుణ హత్యకు గురి కావడం జిల్లాలో కలకలం రేపింది. గురువారం అర్ధరాత్రి వేళ దుండ గులు ఇంట్లోకి చొరబడి అమానుషంగా కొట్టి చంపడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. అయితే అస్తి కోసమే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు, స్థాని కుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నీర్మాలకు చెందిన తుమ్మ ఇజాత్‌రెడ్డి-అన్నమ్మ(90) దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గు రు కుమార్తెలు. ఇజాత్‌రెడ్డి గతంలోనే చనిపోయాడు. అన్నమ్మ రెండో కూతురు సుందరిని జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(ఐ)కి చెందిన గాలి జార్జిరెడ్డికి ఇచ్చి వివాహం చేశారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొంతకాలానికి సుందరి అనారో గ్యంతో మరణించడంతో చిన్న కూతురు రాణి(60) ఇచ్చి పెళ్లి చేశారు. రాణి, జార్జిరెడ్డిలకు కూతురు కవిత ఉండగా, ఆమెకు వివాహమై భర్తతో అంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాలోని కంచికచర్లలో ఉంటోంది. భర్త జార్జిరెడ్డి 30ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో తమ్మడప ల్లి(ఐ)లోనే రాణి తనకున్న ఐదెకరాల భూమిలో వ్యవసాయం చేసు కుంటూ జీవిస్తోంది. ఇదిలాఉండగా, నీర్మాలలో ఉంటున్న రాణి తల్లి అన్నమ్మ.. కొడుకులతో ఉండలేక ఐదేళ్ల క్రితం తమ్మడపల్లి(ఐ)లోని తన కూతురు ఇంటికి వచ్చి ఉంటోంది. అప్పటి నుంచి ఇంట్లో తల్లి, కూతురు మాత్రమే ఉంటున్నారు. అన్నమ్మ కుమారులు పెళ్లిళ్లు అయి బతకుదెరువు కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిపోయారు. అలాగే, జార్జి రెడ్డి మొదటి భార్య సుందరితో కలిగిన కుమారుడు, కుమార్తెలు వివా హమై హైదరాబాద్‌లో ఉంటున్నారు.

అర్ధరాత్రి దారుణం..

అన్నమ్మ, రాణి రాత్రి భోజనం అనంతరం నిద్రకు ఉపక్రమిం చారు. గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి వచ్చి అన్నమ్మను మంచంపైనే కొట్టి చంపారు. అలాగే, ఆమె కూతురు రా ణిని బయటకు తీసుకువచ్చి ఇంటిముందు వేపచెట్టు కిందకు తీసుకొ చ్చి, తలపై రాడ్లతో బాది హత్య చేశారు. తర్వాత మృతదేహంపై పర దా కప్పి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం (మిగతా 8వ పేజీలో)



రహదారి వెంట గుర్తుతెలియని వ్యక్తులు నరికిన చెట్లు

హరితహారం చెట్లు నరికిన దుండగులు

పోలీసులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

తొర్రూరు రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీకటాయపాలెం గ్రామ రహదారి వెంటా ఉన్న ప్రభుత్వ పథకం హరితహారంలో భాగంగా నాటిన చెట్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. పర్యావరణ పరిరక్షణకు భద్రత కల్పించాలని, చెట్లను పెంచాలనే లక్ష్యంతో 2017-2018 సంవత్సరంలో గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటారు. నాటి నుంచి ప్రతి సంవత్సరం హరితహారంలో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేస్తూ మొక్కలు నాటుతుంటే గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలతో చెట్లను నరికివేస్తున్నారు. గ్రామంలోకి వెళ్తుండగా ఇరువైపుల ఏపుగా పెరిగిన చెట్లతో పచ్చని తోరణతో స్వాగతం పలుకుతున్నట్లు ఉన్న సుమారు 20 చెట్లను నరికివేయడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా చెట్ల నరికివేత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హరితహారంలో భాగంగా నాటిన చెట్ల నరికివేతపై గ్రామ పంచాయతీ కార్యదర్శి షరీఫ్‌ను వివరణ కోరగా సుమారు 150 మీటర్ల పొడవునా రహదారికి ఓ వైపు చెట్లను నరికి వేయడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

చిన్నగూడూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు దాసరి నిర్మల తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నగూడూరు చెందిన దాసరి నిర్మల కుటుంబం బతుకు దెరువు కోసం సంవత్సరం కిందట వరంగల్ వెళ్లారు. నెలకొకసారి ఇంటికి వచ్చి తనకు వచ్చే పెన్షన్‌ను తీసుకెళుతుంది. ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి, సూమారు రూ.30 వేల విలువగల ఇత్తడి వస్తువులను దోచుకెళ్లారు. కాగా, గురువారం రాత్రి స్వగ్రామంలోని తమ ఇంటికి వచ్చి పరిశీలించగా వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించింది. స్థానిక పోలీసుస్టేషన్‌లో నిర్మల శుక్రవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న కారు

● పలువురికి గాయాలు

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి ఆటోను ఢీకొన్న ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కొండాయిలో గల బ్రిడ్జి నిర్మాణ పనుల నిమిత్తం అస్సాం రాష్ట్రానికి చెందిన కూలీలు మండలంలోని చిన్నబోయినపల్లి వద్ద నుంచి ఆటోలో కొండాయికి బయలు దేరారు. ఈ క్రమంలో వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన కారు హన్మకొండకు పనుల నిమిత్తం బయలు దేరింది. ఈ క్రమంలో మండలంలోని చిన్నబోయినపల్లికి చేరుకోగానే కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు, ఆటో డోల్తా పడ్డాయి. ఆటో ఉన్న 6 గురు కూలీలకు స్వల్ప గాయాలు కాగా కారు ప్రయాణిస్తున్న సాలురి యశ్వంత్ తలకు తీవ్ర గాయమైంది. ఇరువురిని మండలకేంద్రంలోని సామాజిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించగా యశ్వంత్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయనను ములుగు ఆసుపత్రికి తరలించారు.

ఆయువు తీరి.. శిథిలావస్థకు చేరి

●మల్లంపల్లి వద్ద వంతెన కుంగడంతో కలకలం ● 40 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభం
● అడుగుభాగాన మట్టి తొలగించడం వల్లే కుంగుబాటు ● మరమ్మతులు చేపట్టిన అధికార యంత్రాంగం
● వాహనాల దారి మళ్లింపుతో ప్రయాణికుల ఇక్కట్లు ● నాలుగు రోజుల్లో రాకపోకలకు అవకాశం: ఎన్‌హెచ్ అధికారులు



మల్లంపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన

ములుగు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాల నాటి వంతెన కుంగిపోయింది. వాహనదారులు అటుగా రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ వంతెన జాతీయ ప్రధాన రహదారిపై ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం వాహనాలు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపి పాత వంతెనపైనే మరమ్మతు పనులు చేపడుతున్నారు. అయితే ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాగా వంతెన కుంగుబాటుకు అధికారులు పర్యవేక్షణ లోపమా... కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

40 ఏళ్లనాటి వంతెన..

ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై ఉన్న 40 ఏళ్లనాటి పురాతన వంతెన కుంగి పోయింది. ఈ వంతెన(ఎస్సారెస్పీ కెనాల్)ను అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభించారని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ నూతన బ్రిడ్జిని నిర్మించేందుకు కాంట్రాక్టర్‌కు అప్పగించడంతో పనులు ప్రారంభించారు. అయితే పనులు చేస్తున్న క్రమంలో మట్టిని తోడడంతో కొంత, ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో మరి కొంత మట్టి పోవడంతో వంతెన అడుగుభాగం కుంగుతూ వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అయితే కాంట్రాక్టర్ పనులను చేయడంలో తాత్సారం వహిస్తున్నాడని, దీంతో వంతెన నిర్మాణం ఆలస్యమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మరమ్మతు పనులతో దారి మళ్లింపు

జేడీ మల్లంపల్లి వద్ద జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో అధికార యంత్రాంగం మరమ్మతు పనులను చేపట్టింది. అయితే మరమ్మతు పనుల కారణంగా పోలీసులు దారిని మళ్లించారు. వరంగల్ నుంచి ములుగు వైపునకు వచ్చే వాహనదారులు గూడెప్పాడ్, పరకాల, రేగొండ, జంగాలపల్లి మీదుగా ములుగుకు ప్రయాణించాలని డీఎస్పీ రవీందర్ సూచించారు. అలాగే వరంగల్‌కు తిరుగు ప్రయాణం కావాలని కోరారు. వరంగల్ నుంచి ములుగు, ఏటూరునాగారం వైపు ప్రయాణించేవారు శ్రీనగర్, పందికుంట, ములుగు వైపునకు ప్రయాణించాలని సూచించారు. తిరుగు ప్రయాణంలో జాకారం, అబ్బాపూర్, గోరికొత్తపల్లి గుండా వరంగల్‌కు వెళ్లాలన్నారు. నర్సంపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, కార్లు మల్లంపెల్లి, శ్రీనగర్, పందికుంట మార్గంలో వెళ్లాలన్నారు. తిరుగు ప్రయాణం పందికుంట, శ్రీనగర్, మల్లంపల్లి, నర్సంపేటకు వెళ్లాలన్నారు. నర్సపేట నుంచి ములుగుకు ప్రయాణించే లారీలు, డీసీఎంలు, ఇతర భారీ వాహనాలు వరంగల్, గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి మీదుగా ప్రయాణించాలని, తిరుగు ప్రయాణంలో అదే మార్గంలో వెళ్లాలని డీఎస్పీ సూచించారు.

ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

జాతీయ ప్రధాన రహదారిపై ఉన్న వంతెన కుంగిపోవడంతో అధికారులు వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపెట్టారు. దీంతో ప్రయాణికుల రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వంతెన జాతీయ రహదారిపై ఉండడంతో స్థానిక ప్రజలతో పాటు ఈ మార్గం గుండా ప్రయాణించే వారికి సమస్యగా మారింది. ప్రత్యామ్నాయ మార్గాలు సరిగ్గా లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంట, రెండు గంటల్లో చేరుకోవాల్సిన గమ్య స్థానాలకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని చెబుతున్నారు.

నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి

మల్లంపెల్లి వద్ద జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ కాంట్రాక్టర్‌ను కోరారు. శుక్రవారం మల్లంపల్లి వద్ద కుంగిన వంతెనను వారు పరిశీలించారు. ప్రయాణికులు, స్థానికులకు, వాహనదారులకు ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా వంతెనను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అప్పటివరకు పాత వంతెనకు మరమ్మతు పనులను చేపిస్తున్నామన్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడామని తెలిపారు.

- కాంగ్రెస్ నాయకులు

వర్షాలు, ఇసుక లారీల ఒత్తిడికి కుంగింది

ఇటీవల కురిసిన వర్షాలకు, ఇసుక లారీల నుంచి ఏర్పడే ఒత్తిడికి వంతెన కింది మట్టి జారి కుంగింది. పాత వంతెన కూల్చితే రాకపోకలు సాగవనే ఉద్దేశంతో దానిని యథావిధిగా కొనసాగించి ఒక పక్కన రెండు వరసల బ్రిడ్జిని నిర్మించి వాహనాల రాకపోకలు అటు మళ్లించి మరో పక్క నిర్మించడానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. మూడు నాలుగు రోజుల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు యథావిధిగా కొనసాగేలా కృషి చేస్తున్నాం.

- ఎన్‌హెచ్ అధికారులు



వడ్డెకొత్తపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వద్ద కేంద్రం బృందం

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిశీలన

పెద్దవంగర, ఆగష్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) బృందం పరిశీలించారు. శుక్రవారం కేంద్ర బృందం సభ్యులు రమణి, గంగాధరన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛమైన వాతావరణ, నిబద్ధతకూడిన వైద్య సేవలు మాతృశిశు సంరక్షణ రికార్డుల నిర్వహణ, మెరుగైన సదుపాయాల తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి వ్యాధులు సోకిన ప్రాథమికంగా గుర్తించి తొలి దశలోనే నయం చేస్తేనే వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని, దానితో నివారణ చర్యలు ఎంతో ముఖ్యమన్నారు. వ్యాధిగ్రస్థులు వైద్య సలహాలు అందించాలని తెలిపారు.

యాక్షన్ ప్లాన్ ప్రకారం సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించి హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగామ్ ఆఫీసర్ నీలోహన, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత, క్వాలిటీ మేనేజర్ సురేశ్, సీహెచ్‌వో డాక్టర్ రాజ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ రాజ్‌కుమార్, ఏఎన్ఎం జ్యోత్స్న, బూబా, హేమ, రజిత, పుష్ప, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

● మృతురాలిది కర్నాటక



లతామణి మృతదేహం

జనగామ రూరల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి చెందిన ఘటన జనగామ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కర్నాటక రాష్ట్రానికి చెందిన సతీష్, లతా మణి(45) దంపతులు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. ఇటీవల జనగామలో బేకరీ నడిపిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. షాపు నిర్వహణలో నష్టాలు రావడం, రెంట్ చెల్లించలేకపోవడం తదితర ఆర్థిక సమస్యలతో షాపులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కుంది. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టంనకు పంపించి కేసు నమోదు చేశారు.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద ప్రవాహం

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజీలోకి 75,550క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. కాగా బ్యారేజీ వద్ద నీటి మట్టం 1.90మీటర్లు ఎత్తులో ప్రవహిస్తుంది.

ఆత్మహత్యాయత్నానికి యత్నించిన యువకుడు

● కాపాడిన పోలీసులు

మహబూబాబాద్ క్రైం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మానుకోట పట్టణ శివారులో రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న ఓ యువకుణ్ని ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కాపాడారు. ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరకాలకు చెందిన ఎర్ర రామకృష్ణ హోటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని సాకుతున్నాడు. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో భార్య భద్రాచలం పుట్టింటికి వెళ్లింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రామకృష్ణ మహబూబాబాద్‌లోని తన మేనమామ ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో పట్టణ శివారులోని షైమా గార్డెన్ సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడతున్న క్రమంలో ముందస్తుగా విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమారు ఘటనా స్థలానికి చేరుకొని అతన్ని అదుపులోకి తీసుకున్నారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మానవత్వంతో ప్రాణాలను కాపాడిన ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లను ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అభినందించారు.

ఓట్ల ఏరివేత అప్రజాస్వామిక చర్య

తొర్రూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : బీహార్‌లో ఓట్ల ఏరివేత అప్రజా స్వామిక చర్యని సీపీఎం మండల కార్యదర్శి ఎమ్డీ. యాకూబ్ అన్నారు. శుక్రవారం పార్టీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీ కక్ష పూరితంగా ముస్లిం ఓటర్‌లను, బెంగాలీ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని 64లక్షల ఓట్లను అక్రమంగా తీసివేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీహార్ పరిణామాలు దేశ ప్రజలందరినీ ఆందోళనకు గురిచేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను మానుకోవాలని అన్నారు. లేనిచో నిరవధిక ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమములో నాయకులు సాంబయ్య, శ్రీను, జగదీశ్వరులు, సోమయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

మోదం.. ఖేదం..!

పత్తి రైతుల్లో ఆనందం.. వరి రైతుల్లో నిర్వేదం
పత్తిలాంటి ఆరుతడి పంటలకే అనుకూలంగా వర్షాలు
భారీ వర్షాలు లేక బోర్లు, చెరువుల కింద పూర్తిస్థాయిలో పడని నాట్లు



కాటారం వద్ద ఏపుగా ఎదుగుతున్న పత్తి చేను



ధన్వాడలో సరిగా నీళ్లులేక నాట్లు వేయని పొలాలు

కాటారం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రెండు నెలలు గడవగా కొందరికి మోదం..మరి కొందరికి ఖేదం కల్గిస్తుందని చెప్పవచ్చు. జూన్, జూలై నెలలతో పాటు ఆగస్టు మొదటి వారంలోనూ సరైన వర్షాలు కురియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అయితే పత్తి పంట సాగు చేసిన రైతులకు మాత్రం విడతలవారీగా వర్షాలు కురియడంతో ఆనందపడుతున్నారనే చెప్పవచ్చు. పత్తి పంట 45-60రోజుల దశలో ఉండగా సస్యరక్షణ చర్యలతో ఏపుగా ఎదుగుతుంది. కాటారం మండలంలో సుమారు 15వేల ఎకరాల్లో పత్తి పంట సాగు కాగా డివిజన్‌వ్యాప్తంగా సుమారు 45వేలకు పైగా ఎకరాల్లో పత్తి సాగైనట్లు వ్యవసాయాధికారులు వెల్లడించారు. వర్షాలు ఏకదాటిగా, భారీగా కురియకపోవడంతో పత్తిలో కలుపు నివారణ, మందులు వేయడం, పిచికారీ చేయడానికి అనుకూలంగా పరిస్థితులు ఉన్నాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

కాగా మండలవ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో సుమారు 13వేల ఎకరాల్లో వరి పంట సాగవుతోంది. భారీ వర్షాలు లేక మండలంలో సగటు వర్షాపాతం కన్నా 17శాతం తక్కువగా సాధారణ వర్షాపాతం నమోదైనట్టు గణాంకాలు చెప్తున్నాయి. దీనికి అనుగుణంగానే ఇప్పటివరకు బోర్లు, చెరువులు, కుంటల కింద 8వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నాట్లు పడ్డట్టు అధికారులు చెప్తున్నారు. భారీ వర్షాలు లేక చెరువులన్నీ మత్తళ్లు దుముకని పరిస్థితిలో నాట్లు నెమ్మదిగా సాగుతున్నాయి. చెరువుల కింద 10-15శాతం నాట్లే కావడం గమనార్హం. దీంతో ప్రస్తుతానికి వానాకాలం సీజన్‌తో వరి రైతులకు నిర్వేదంతో ఖేదమని చెప్పవచ్చు. ఆగస్టు రెండో వారం నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురిసి అధిక వర్షపాతం నమోదైతే తప్పా వరి రైతులకు ఈ సీజన్ అనుకూలంగా లేదని చెప్పవచ్చు. రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురియాలని రైతులు వరుణుడి కరుణ కోసం ఆకాశం వంక చూస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

తొర్రూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం ఝాన్సీ రాజేందర్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాలకుర్తిలో ఝాన్సీరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి అనంతరం తొర్రూరులో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము అమెరికాలో విలాసవంతమైన జీవితం వదిలి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఇక్కడికి వచ్చి అహర్నిషలు కృషి చేస్తున్నామని తెలిపారు. తొర్రూరు మునిసిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ.40కోట్లతో పనులు ప్రారంభించామని, అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరిన్ని నిధులు తీసుకువచ్చి కృషి చేస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు అన్ని విధాలుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, రాంచంద్రయ్య, సురేందర్ రెడ్డి, సోమ సత్తయ్యచారి, సదాకర్, వెంకన్న, సోమయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు (రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు	2281	1521
పల్లికాయ (సూక)	5500	3450
పల్లికాయ (పచ్చిది)	4050	1575
కందులు	5600	3022
పెసళ్లు	7022	3022
పత్తి	7620	5300
పసుపు (కాడి)	11111	9534
పసుపు (గోల)	10159	8700
తేజ మిర్చి	12000	8500
తేజ ఏసీ	13800	11500
వండర్‌హాట్	11000	6000
వండర్‌హాట్ ఏసీ	14200	11500
యూఎస్341ఏసీ	14000	7000
దీపిక	9000	8000
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	3000

- వరంగల్ వ్యవసాయం

సింగరేణిలో సీమాంధ్ర నాయకుల ఆధిపత్యం

టీఎస్‌యూఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య



సమావేశంలో మాట్లాడుతున్న గట్టయ్య

కృష్ణకాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో సీమాంధ్ర నాయకు ఆధిపత్యం సాగుతోందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికులకు ఇంకా అన్యాయమే జరుగుతుందని టీఎస్‌యూఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 30 కొత్తగూడెంలో నిర్వహించిన మెడికల్ బోర్డులో 55 మంది కార్మికులను పిలిపి కేవలం ఐదుగురిని మాత్రమే మెడికల్ బోర్డు మెడికల్ చేసిందన్నారు.

దాదాపు తొమ్మిది నెలలుగా ఎటువంటి వేతనాలు లేకుండా మెడికల్‌లో ఉంచి కార్మికుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. గత ప్రభుత్వం సింగరేణికి అన్యాయం చేస్తుందనే ఉద్దేశంతోనే సింగరేణి వ్యాప్తంగా ఉన్న 12 మంది ఎమ్మెల్యేలను కార్మికులంతా ఏకమై కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు గెలిపించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్నప్పటికి కారికుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు దాసరి జనార్దన్, నామల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, కె.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి పంప్‌హౌస్ తలుపులు తెరిచేదెన్నడు?


కన్నెపల్లి పంప్‌హౌస్

మహదేవపూర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లిజిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు లోని కన్నెపల్లి పంప్‌హౌస్ తలుపులను ఎప్పుడు తెరుస్తారని ఎదురు చూస్తున్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోవడంతో మోటార్లు, పంపులు దెబ్బతిన్నాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంప్‌హౌస్‌లో పేరుకుపోయిన బురద, వరద నీటిని తొలగించి పంపులు, మోటార్లను మరమ్మతు చేయించింది. ఈ నేపథ్యంలో కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు ప్రజలను, ప్రతిపక్ష నేతలను, మీడియాను అనుమతించకుండా నిషేధం విధించింది. కన్నెపల్లి పంప్‌హౌస్ పరిస్థితిని సైతం బయటకు తెలియకుండా రహస్యంగా దాచిపెట్టింది. అంతలోనే ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో కన్నెపల్లి సందర్శన నిషేధాజ్ఞలు తొలగిపోతాయని భావించగా ఇప్పటికీ పంప్‌హౌస్ తలుపులు తెరుచుకోవడం లేదు. ఎప్పుడు తెరుస్తారోనని పలువురు ప్రశ్నిస్తున్నారు.

21న మేడారంలో పొట్ట పండుగ

- తేదీ ఖరారు చేసిన పూజారులు, అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న ఈవో వీరస్వామి

తాడ్వాయి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు పూజారులు మగ కార్తెలో జరుపుకునే పొట్ట పండుగకు తేదీని శుక్రవారం ఖరారు చేశారు. దేవస్థానంలోని సమావేశ మందిరంలో కార్యనిర్వహణ అధికారి వీరస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండోమెంట్ అధికారులు, పూజారుల సంఘం నాయకులు, పూజారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ మొదటిగా జరిగే ఈ పండుగ పొట్టపండుగ అని అన్నారు. పూజారులు పండించిన పంటల పొట్టలను అమ్మవార్లకు సమర్పించి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకుంటామని అన్నారు. ఈవో వీరస్వామి మాట్లాడుతూ మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గద్దెల విస్తరణ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల స్థలం మార్పుపై పూజారులతో చర్చించారు. దేవస్థానం అభివృద్ధికి పూజారుల సంఘం ఆధ్వర్యంలో ఇరు దేవతల పూజారులు సుముఖత చూపారు. త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ సమావేశంలో పూజారుల సంఘం ఉపాధ్యక్షుడు కాక సారయ్య, పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, కాక వెంకటేశ్వర్లు, చంద బాబురావు, దబ్బకట్ల గోవర్ధన్, పెనుక బుచ్చిరాములు, కాక కిరణ్, సిద్దబోయిన మహేష్, దేవస్థానం అధికారులు క్రాంతికుమార్, వీరయ్య, జగదీష్, మధు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీల అరణ్యరోదన

- హక్కులు, చట్టాల కోసం నిరంతరం పోరాటం
- జీవన విధానం, పండుగలు అంతా ప్రత్యేకమే
- ఐటీడీఏల మనుగడకు ముప్పు..?
- నేడు ప్రపంచ అడవిబిడ్డల దినోత్సవం


గూడెంలో చేతివృత్తి పనిచేస్తున్న ఆదివాసీలు

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అడవితో అల్లుకున్న బంధం.. వైవిధ్యభరిత జీవన శైలి... కట్టు, బొట్టు, భాష, యాస ప్రత్యేకం.. చెట్టుపుట్టలే దేవతామూర్తులు.. ప్రకృతితో మమేకమైన శ్రమైక జీవనం. ప్రకృతి ఆరాధకులు ఆదివాసీలు.. ప్రపంచ పోకడల్లో పెను మార్పులు ఉద్భవించిన వారి సంస్కృతి సంప్రదాయాలు చెక్కు చెదరనివి.. సమ్మక్క-సారలమ్మ పోరాట స్ఫూర్తి.. కొమురంభీం పోరాట తెగువ వారి సొంతం. ఆధునిక సమాజం పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో కొట్టుకుపోతున్నా వీరు మాత్రం వందల ఏళ్ల నాటి పండుగలు, ఆచారవ్యవహారాలను నేటికి కొనసాగిస్తున్నారు. తమఅస్థిత్వాన్ని, మనుగడను చెక్కు చెదరనివ్వడం లేదు. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు వారి సొంతం కాగా, వాటి సాధనకోసం ప్రభుత్వాలు, పాలకులతో అలుపెరగని పోరును ఆదివాసీలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నారు. జల్.. జంగల్.. జమీన్ నినాదంతో న్యాయమైన హక్కుల సాధన కోసం నడుం బిగిస్తున్నారు. నేడు (ఆగస్టు 9) ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

హక్కుల కోసం నిరంతరం పోరాటమే..

భారత ప్రభుత్వం ఆదివాసీలకు ప్రత్యేకమైన హక్కులు, చట్టాలను రాజ్యాంగంలో పొందుపర్చింది. ఆదివాసీలకు పటిష్ఠమైన చట్టాలున్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీలకు 1/70 చట్టం రక్షణ కవచం. కానీ, ఆ చట్టం అమలు ఆశాజనకంగా లేదంటూ ఆదివాసీల ఆవేదన. 1959 సంవత్సరంలో భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజనుల భూములు, ఆస్తులను గిరిజనేతరులు కొనకూడదని చట్టాన్ని తీసుకువచ్చి దీన్ని 1963 సంవత్సరం నుంచి అమలు చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములను గిరిజనేతరులు కొనడానికి వీలు లేదు. ఇటు అమ్మడానికి వీలు లేదని ఈ చట్టంలో పొందుపర్చారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా చట్టానికి పూర్తి అధికారాలున్నాయి. 5, 6వ షెడ్యూల్‌లో పెసా గ్రామసభ ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు జరగాలి. పెసా గ్రామసభ తీర్మానం లేనిదే ఎలాంటి పనులు చేయడానికి వీలు లేదు. పూర్తి స్థాయిలో ఈ చట్టం అమలు కావడం లేదని ఆదివాసీ సంఘాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.

ఐటీడీఏల భవిష్యత్ ప్రశ్నార్థకమేనా?


ఇప్పపూలను ఆరబోస్తున్న యువకుడు

గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు ఐటీడీఏల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మార్చాయని ఆదివాసీ సంఘాలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఐటీడీఏలు 32 సెక్టార్లతో రూ.100 కోట్ల బడ్జెట్‌తో కళకళలాడగా నేడు కనీసం రూ.5 కోట్లు కూడా దిక్కులేని పరిస్థితులు. అభివృద్ధికి నోచుకొని పల్లెలకు వెలుగు నింపేలా ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏల ఏర్పాట్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) ఏర్పడింది. ఐటీడీఏలకు స్వయం ప్రతిపత్తి అధికారాలు, ప్రత్యేక నిధులు, విధి విధానాలతో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో జీవో 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉంటుంది. ప్రభుత్వాల జనరల్ చట్టాలు, జీవోలు ఈ ప్రాంతాల్లో చెల్లవు. ఐటీడీఏ పరిధి ప్రత్యేకంగా పరిపాలించాల్సిన ప్రాంతమే కానీ, చిన్న జిల్లాల ఏర్పాటుతో ఇప్పుడా పరిస్థితులు లేవు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ


సంప్రదాయ నృత్యం చేస్తున్న ఆదివాసీ యువతులు (ఫైల్)

పరిధిలో 13 ఏజెన్సీ మండలాలు, 177 ఏజెన్సీ గ్రామాల్లో సుమారు 1,86,607 గిరిజన జనాభా కలిగి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా 6 జిల్లాలుగా విడిపోయి ఐటీడీఏ 6 చిన్న జిల్లాల పరిధిలోకి వెళ్లింది. చిన్న జిల్లాల ఏర్పాటుతో ఐటీడీఏ పాలన పూర్తిగా కలెక్టర్ల పరిధిలోకి వెళ్లిపోయింది. ఐటీడీఏలోని ప్రాంతాలు 6 జిల్లాలుగా విడిపోవడంతో ఐటీడీఏ పరిధిలో ఏమైనా అభివృద్ధి పనులు చేపట్టాలంటే ఆయా కలెక్టర్ల అనుమతి అవసరమై ఐటీడీఏ పరిపాలన విధానమే పూర్తిగా మారిపోయింది.

షెడ్యూల్ 5(1) ప్రకారం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలన్నీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం భర్తీ చేయాలి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేసి ఐటీడీఏనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టాలి. అంతేకాకుండా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా విద్యాశాఖలో ఉపాధ్యాయులను భర్తీచేయాలి. కానీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫికేషన్ అప్పజెప్పడంతో పాటు మిగతా ఇంకొన్ని శాఖలు స్వయంగా ఉద్యోగాల నోటిఫికేషన్‌ను విడుదల చేసుకునే అవకాశం కల్పించడంతో షెడ్యూల్డ్ ప్రాంతాల జీవోలను అవి పరిగణనలోకి తీసుకోకపోవడంతో షెడ్యూల్డ్ ప్రాంతాలు జనరల్ నోటిఫికేషన్ పరిధిలోకి వెళ్తున్నాయి. దీంతో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా చేపట్టవల్సిన ఉద్యోగాలు జనరల్ నోటిఫికేషన్ ద్వారా చేపడుతుండడంతో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయి. అంతేకాకుండా ఐటీడీఏలోని పలు శాఖలు నిధుల లేమితో మనుగడను కోల్పోతున్నాయి.

ఆదివాసీ దినోత్సవ నేపథ్యం

ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల రక్షణకు ప్రపంచ దేశాలు నడుం కట్టి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1982 ఆగస్టు 9వ తేదీన 26 మందితో స్వతంత్ర మానవ హక్కుల నిపుణులతో వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. తదనంతరం 1994లో యూఎన్‌వో జనరల్ అసెంబ్లీ కమిటీ సమావేశమైన రోజునే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని తీర్మానించింది. అప్పటి నుంచి ప్రతి ఏటా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

జీవన విధానం, పండుగలు అంతా వైవిధ్యమే

ఆదివాసీల జీవన విధానం, పండుగలు వైవిధ్యంగా ఉంటాయి. రాష్ట్రంలో మొత్తం 9 ఆదివాసీ తెగలున్నాయి. ఆంధ్, భీల్, చెంచుతో చెంచువారు, గొండ్(నాయక్‌పోడ్, రాజ్ గొండ్, కొండరెడ్లు, కొలామ్(మన్నెవార్లు), కోయ(బినే కోయ, రాజ్ కోయ, పర్ధాన్, తోటి) వంటి తెగలు కలవు. గొండ్ ఆదివాసీ తెగ నాగోబా జాతర, జంగుబాయి పండుగను ప్రధానంగా జరుపుకుంటారు. అంధ్ తెగ వారు పూలాజీ బాబా జయంతి, సిరాల్ పండుగను జరుపుకుంటారు. కొలామ్ తెగ వారు భీమా నాయక్ జాతర, నాయక్‌పోడ్ గాంధారి మైసమ్మ జాతర, లక్ష్మీదేవర పండుగను జరుపుకుంటారు. చెంచులు భౌరాపూర్ జాతర, సలేశ్వరం జాతర, లొద్ది జాతర, కోయలు సమ్మక్క-సారలమ్మ జాతరలను జరుపుకొంటారు. దీంతో పాటు ఆదివాసీలు పెద్దల పండుగ, భూమి పండుగ, ఇప్పపూల పండుగ, చిక్కుడు కాయ, గోంగూర, మొక్కజొన్న పండుగలే కాక కోయ తెగలలో ఇంటి పేరుతో గల ఇలవేల్పుల పండుగలు జరుపుకుంటారు.

బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీల డ్రామా

- రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా ఎదుర్కొంటాం
- అడుక్కునే దుస్థితి మాకెందుకు..?
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

బాలసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల ఓట్లు మాకొద్దు.. బీసీల ఓట్లు వారికి వేయొద్దు.. అనే కట్టుబాటుతో బీసీ రిజర్వేషన్లను తాము రాజకీయంగా ఎన్నికల్లో ఎదుర్కొంటామని, పార్టీలను అడుక్కునే దుస్థితి తమకెందుకని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన మీడియాసమావేశంలో ఆయనమాట్లాడారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు బీసీ జేఏసీ పోటీ చేయబోతుందని మల్లన్న అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాను చేయాల్సిందంతా చేసేశాను.. ఇక బీజేపీ, బీఆర్ఎస్‌లపైనే రిజర్వేషన్ ఆధారపడి ఉందని చెబుతున్నారని అన్నారు. ఆ రెండు పార్టీలు బీసీలకు ద్రోహుల పార్టీలని సీఎం అంటున్నారని, దానితో తాను కూడా ఏకీభవిస్తున్నానని మల్లన్న అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేనని, సాధ్యం కాదని సీఎం చెప్పకనే చెప్పారన్నారు. శాసన మండలిలో రిజర్వేషన్ బిల్లుకుఎవరూ అడ్డు చెప్పకుండా ఆమోదించారని అన్నారు. అన్ని పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని, తాను ఆనాడే శాసన మండలిలో చెప్పానని రాజకీయ పార్టీలతో రిజర్వేషన్లు సాధ్యమేనానని మండలి చైర్మన్‌నుప్రశ్నించానని పేర్కొన్నారు.

కులగణనలో ఓసీలు 15 శాతం ఉన్నారని తేల్చారని, చట్టసభలో ఆ 15 సీట్లు తీసుకొని మిగతా సీట్లు బీసీ,ఎస్సీ, మైనారిటీలకు ఇస్తే వాటిని తామే పంచుకుంటామని ఎమ్మెల్సీ అన్నారు. ఈ అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల స్టాండ్ ఏమిటో స్పష్టం చేయాలని మల్లన్న డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు బీసీల ఓట్లకోసమే తప్ప వారి మీద ప్రేమతో రిజర్వేషన్లను సమర్థించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చినప్పుడు అందరూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారని, ఆ వ్యక్తులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని మల్లన్న ప్రశ్నించారు. అన్ని పార్టీలు మూకుమ్మడి కుట్రలు చేస్తూ బీసీల ఆశలను జీవసమాధి చేశాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ జేఏసీగా ప్రజాక్షేత్రంలో అన్ని పార్టీలను ఎండగడుతామన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రిజర్వేషన్ల అమలుకు ముస్లింల అంశం తీసుకొస్తున్నారని, రిజర్వేషన్లు కులం ప్రాతిపదికనే రూపొందించారే తప్ప మతం ప్రాతిపదికన కాదుకదా అన్నారు. బీసీల కోసం అగ్రవర్ణాలు ఢిల్లీలో ధర్నా చేయడం ఆలోచించాల్సిన విషయమన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో మోసం జరుగుతున్నప్పటికీ చట్ట సభల్లో రిజర్వేషన్ కావాలని కోరుతున్నామని అన్నారు. బీసీల ఆత్మగౌరవం, అధికారం కోసం ఎన్నికల్లో తమ ఓట్లను బీసీ అభ్యర్థులకే వేయాలని తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి చేశారు.

ఈ మీడియా సమావేశంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్‌గౌడ్, సమన్వయ కర్తలు వట్టె జానయ్య యాదవ్, బందారపు నర్సయ్య, నాయకులు రజనీ కుమార్ యాదవ్, తిరుమని నాగరాజు, సింగారం రవీందర్, పొట్ల వాసుదేవ్, బయ్య వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి చంద్రశేఖర్, పెండ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో దగ్ధమైన రైల్వే క్యాంపింగ్ కోచ్

- అప్రమత్తతతో నలుగురు సిబ్బందికి తప్పిన ప్రాణాపాయం
- అగ్నిప్రమాదంలో మూడుసార్లు స్వల్ప పేలుళ్లు
- కోచ్‌లో నిల్వ ఉన్న ఎనిమిది ఆయిల్ డ్రమ్ములు
- ప్రమాదంపై త్రిసభ్య కమిటీ


కేసముద్రంలో కొత్త ట్రాక్‌పై దగ్ధమవుతున్న క్యాంపింగ్ కోచ్

కేసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం రైల్వేస్టేషన్‌లో నూతనంగా నిర్మిస్తున్న ట్రాక్‌పై నిలిపి ఉంచిన రైల్వేశాఖకు చెందిన క్యాంపింగ్ కోచ్(రెస్ట్‌వ్యాన్) గురువారంఅర్ధరాత్రి దాటిన తర్వాత అగ్ని ప్రమాదానికి గురైంది. కేసముద్రం సమీపంలో 2008, జూలై 31న రాత్రి గౌతమి ఎక్స్‌ప్రెస్ దగ్ధమై 32 మంది సజీవ దహనమైన ఘటనను గుర్తుచేసిన ఈ ప్రమాదంతో స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది. రైల్వే అధికారులు, సిబ్బంది, స్థానికులు తెలిపిన ప్రకారం... ఈ ప్రాంతంలో మూడో రైల్వేలైను నిర్మించేందుకు కొద్దిరోజులుగా కంకరను ప్యాకింగ్ చేసే ట్యాంపింగ్ యంత్రం ఇక్కడ పనులు నిర్వహిస్తోంది. ఈయంత్రంలో పనిచేసే టెక్నీషియన్లు, సిబ్బంది ఉండేందుకు అనుబంధంగా క్యాంపింగ్ కోచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కోచ్‌లో సిబ్బంది వంట చేసుకుని, ఉండేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కొద్దిరోజులుగా ఈ క్యాంపింగ్ కోచ్ మహబూబాబాద్-కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య తిరుగుతుండగా కేసముద్రం రైల్వేస్టేషన్‌లో నూతనంగా నిర్మిస్తున్న ట్రాక్‌పై నిలిపి ఉంచారు. రాత్రి 8.30 గంటలకు భోజనం చేసి సిబ్బంది నిద్రిస్తుండగా అర్ధరాత్రి దాటిన తర్వాత విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో నిప్పుచెలరేగి దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో అందులో ఉన్న టెక్నీషియన్స్ తాతారావు, సొప్పి, ఇద్దరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై బోగీలోంచి దిగి ప్రాణాలను కాపాడుకున్నారు.

మూడుసార్లు పేలుళ్లు.. ఆయిల్ డ్రమ్ములతో ఉత్కంఠ

ఈ ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే మహబూబాబాద్ నుంచి అగ్నిమాపక సిబ్బంది వాహనంతో వచ్చి నీళ్ల పిచికారి చేసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.అయితే అప్పటికే కోచ్ లోపలి భాగాలన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. బోగీలోఉన్న గ్యాస్ సిలిండర్, ఇతర పరికరాలు మూడు సార్లు పేలినట్లు గ్రామస్థులు తెలిపారు. నిల్వ ఉంచిన 8 ఆయిల్ డ్రమ్ములు వ్యాకోచం చెంది ఏ క్షణాన్నైనా పేలిపోయేస్థితికి చేరుకోవడంతో ఉత్కంఠత నెలకొంది. అప్పటికే నీళ్ల చల్లడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ బోగీలో మంటలను ఆర్పివేసే 'ఫైర్ బాల్స్' ఉండడంతో ఒక వైపు మంటలు కొద్దిసేపు తగ్గాయని రైల్వే సిబ్బంది చెబుతున్నారు. అగ్నిమాపక యంత్రం ద్వారా మంటలను పూర్తిగాఆర్పివేశారు. అయితే నిప్పురవ్వలు చెలరేగడానికి కారణ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అని పలువురు సిబ్బంది తెలిపారు. నలుగురు సిబ్బంది ప్రాణాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో సుమారు కోటికి పైగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది.

ప్రమాదంపై త్రిసభ్య కమిటీ

ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ ఈ ఘటనను రైల్వేశాఖ తీవ్రంగా పరిగణిస్తూ విచారణకోసం సెక్యూరిటీ, ఇంజనీరింగ్, ఆపరేటింగ్ శాఖలతో సంయుక్తంగా త్రిసభ్య కమిటీని వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఘటన స్థలాన్ని రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ ఆంజనేయులురెడ్డి, పీసీఎంఈ ధర్మేందర్ కుమార్, సికింద్రాబాద్ ఎస్‌పీ కె.నవీన్‌కుమార్, ఏడీఆర్ఎం(ఇన్‌ఫ్రా) గోపాలకృష్ణ, ఇతర అధికారులు పరిశీలించారు.


రైల్వేస్టేషన్ నూతన ట్రాక్‌పై అగ్ని ప్రమాదానికి గురైన రైల్వే క్యాంపింగ్ కోచ్

దొడ్డు బియ్యం బుక్కిందెవ్వరు..?

(5వ పేజీ తరువాయి)

అన్ని వర్గాల వారు రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లుతున్నారు.

ఏ మాయ జరిగిందో..

సన్న బియ్యం పంపిణీతో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం దారి తప్పాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతీనెల 1వ తేదీ నుంచి 15వ తేదీలోగా బియ్యం పంపిణీ చేసేవారు. అయితే ఏప్రిల్ కోటా 21వేల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం గోదాముల నుంచి స్టాక్ పాయింట్లకు మార్చి నెలలోనే చేరుకుంది. ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించటంతో అప్పటికే కొన్ని రేషన్ షాపులకు చేరుకున్న దొడ్డు బియ్యాన్ని అక్కడే నిల్వ చేశారు. అలాగే స్టాక్ పాయింట్లు, గోదాముల్లో దొడ్డు బియ్యం నిల్వలు పేరుకపోయాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నెలలో ఇవ్వాల్సిన బియ్యంతో పాటు అంతకు ముందు నెల మిగులు బియ్యం కలిపి సుమారు 25వేల మెట్రిక్ టన్నుల బియ్యం గోదాములు, స్టాక్ పాయింట్లు, రేషన్ డీలర్లవద్ద నిల్వ చేసినట్లుగా తొలుత ప్రాథమిక నివేదిక అందించారు. ఆ తరువాత ప్రభుత్వం కూడా దొడ్డు బియ్యం నిల్వలపై పెద్దగా దృష్టి పెట్టలేదు. తాజాగా దొడ్డు బియ్యంపై కెబినేట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. దొడ్డు బియ్యాన్ని వేలం వేయటమా..? లేక ఇతర రాష్ట్రాలకు విక్రయించటమా..? అనే దానిపై చర్చించారు.

అయితే ముందుకు అధికారులు ఇచ్చిన కాగితాలపై లెక్కలు కాకుండా వాస్తవంగా బియ్యం ఎన్ని మెట్రిక్ టన్నులు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా సివిల్ సప్లయి అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా స్టాక్ పాయింట్లు, గోదాములు, డీలర్ల వద్ద ఉన్న దొడ్డు బియ్యాన్ని లెక్కించారు.

వరంగల్ జిల్లాల్లో 1,020 మెట్రిక్‌టన్నులు దొడ్డు బియ్యం స్టాక్ ఉండగా, హనుమకొండ జిల్లాలో 1,696 మెట్రిక్ టన్నులు, జనగామ జిల్లాలో 1,914 మెట్రిక్‌టన్నులు, మహబూబాబాద్ జిల్లాలో 1,234 మెట్రిక్ టన్నులు, భూపాలపల్లి జిల్లాలో 1,281 మెట్రిక్ టన్నులు, ములుగు జిల్లాలో 1,809 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 8,954 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. అయితే తొలుత 25వేల మెట్రిక్ టన్నులుగా కాగితాలపై లెక్కలు చూపించిన అధికారులు.. ఇప్పుడేమో కేవలం 9వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లెక్కలు చూపిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు నెలలుగా గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని పంది కొక్కులు, ఎలుకలు, పురుగులు తింటున్నాయని అధికారులుపేర్కొంటున్నారు. అయితే ఎంత తిన్నా 14వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బుక్కాయా అనేది చర్చనీయాంశంగా మారింది.

నొక్కారా..? లెక్కతప్పారా..?

దొడ్డు బియ్యం నిల్వల లెక్కలపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగైదు నెలల్లోనే సుమారు 14వేల మెట్రిక్ టన్నుల బియ్యం మాయం ఎలా అవుతాయనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు పేదలకంటే ఎక్కువగా అక్రమార్కులకే చేరేవి. దొడ్డు బియ్యాన్ని పేదల నుంచి కిలోకు రూ.10ల చొప్పున కొనుగోలు చేసి.. బయట మార్కెట్‌లో రూ.40 వరకు విక్రయించే ముఠాలు ఉమ్మడి జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. వీరికి కొంతమంది పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ శాఖలో కీలక అధికారుల సహకారం ఉందనే ప్రచారం కూడా ఉంది.

సాధారణంగా రైస్ మిల్లుల నుంచి స్టేజ్-1 గోదాముల్లోకి.. అక్కడి నుంచి స్టేజ్ -2 (ఎంఎస్ స్టాక్ పాయింట్లు) గోదాముల్లోకి బియ్యం సరఫరా చేస్తారు. ఇక్కడి నుంచే రేషన్ షాపులకు కోటా వారిగా బియ్యాన్ని అందిస్తారు. ఈ క్రమంలో ఎక్కడిక్కడ నిల్వలు ఉండటంతో అక్రమార్కులు, అధికారులు కుమ్మక్కై స్టాక్ పాయింట్లు, మిల్లులు, గోదాముల నుంచే దొడ్డు బియ్యం పక్కదారి పట్టించారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు 14వేల మెట్రిక్ టన్నుల బియ్యం అంటే కిలోకు రూ.30 చొప్పున సుమారు రూ.42కోట్ల విలువైన బియ్యం మాయం అయినట్లుగా లెక్కలు వేస్తున్నారు. గత ఏప్రిల్‌లో ఇచ్చిన దొడ్డు బియ్యం నిల్వలపై ఇచ్చిన ప్రాథమిక నివేదికలో అధికారులు లెక్క తప్పారా..? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. దీంతో ప్రస్తుతం దొడ్డు బియ్యం నిల్వలతో పాటు ఏప్రిల్ నివేదిక ఆధారంగా విజిలెన్స్ విచారణ చేపడితే, వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇకనైనా వేలం వేసేనా..?

ప్రభుత్వం దొడ్డు బియ్యం నిల్వలపై సరైన నిర్ణయం తీసుకోకపోవటంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనే ప్రచారం ఉంది. గత ఏప్రిల్ నుంచి గోదాముల్లో బియ్యం నిల్వలు ఉండటంతో పందికొక్కులతో పాటు అక్రమార్కుల కన్ను కూడా వాటిపై పడిందనే ఆరోపణలు ఉన్నాయి. ఎలుకలతో పాటు పురుగులుపట్టి బియ్యం దేనికి పనికిరాకుండా పోతున్నాయి. అక్రమార్కులు, పంది కొక్కులు మింగగా మిగిలిన 8,954 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, తమిళనాడులో దొడ్డు బియ్యం కిలో రూ.40 వరకు డిమాండ్ ఉంది. ఆ రాష్ట్రాలకు విక్రయించిన ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.35.81 కోట్ల ఆదాయం దొడ్డు బియ్యంతో రానున్నాయి. ఎక్కువరోజులు నిల్వ ఉండటంతో వాటిని కాపాడటం అధికారులకు తలనొప్పిగా మారింది. దొడ్డు బియ్యంలో కలిపిన ఫోర్టిఫైడ్ రైస్ కారణంగా పురు గు పట్టి వేగంగా వ్యాపిస్తున్నట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. వీటిని కాపాడటం కూడా అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. మిగిలిన దొడ్డు బియ్యాన్నైనా తరలించి పందికొక్కుల నుంచి కాపాడేలా ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

భద్రకాళి శరణం మమః

- పండుగ వేళ పోటెత్తిన భక్త జనం
- సుమారు 30వేల మంది దర్శనం



వరంగల్ కల్చరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ శోభతో చారిత్రక భద్రకాళి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 4గంటలకు నిత్య పూజ నిర్వహించిన అనంతరం అమ్మవారి దర్శనానికి అనుమతి ఇచ్చారు. రాత్రి వరకు కూడా భక్తులు తరలివస్తూనే ఉన్నారు. దాదాపు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. గతంలో కంటే శుక్రవారం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరగా దర్శనం కొనసాగింది. దేవాలయంలో ఎటు చూసినా భక్తజనమే కనిపించింది. పండుగ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రామల సునీత, సూపరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.


భద్రకాళి అమ్మవారి ఆలయంలో అన్నదానం

ఉద్యమంలో అయోధ్యది క్రియాశీల పాత్ర

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కమ్యూనిస్టు దిగ్గజం అయోధ్యచారి తన నాలుగు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్మించిన ఉద్యమాల్లో ముఖ్య భూమిక పోషించారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. మహబూబాబాద్ వీరభవన్‌లో సీపీఐ జిల్లాకార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నెల్లూరి నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తగూడెం జిల్లా మణుగూరు రామానుజవరంకు చెందిన బొల్లోజు అయోధ్యచారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయసారథి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేసిన అయోధ్యచారి ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా పని చేశారని గుర్తు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనేక ప్రజా ఉద్యమాల్లో ముందుండి పోరాడారని చెప్పారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌తో పోలీసులు

ఎస్పీని కలిసిన పదోన్నతి పొందిన పోలీసులు

మహబూబాబాద్ క్రైం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ కమిషనరేట్ పరిధిలో పదోన్నతి పొందిన 8 మంది పోలీసులు జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను శుక్రవారం కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. 1990 బ్యాచ్‌కు చెందిన వారు హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్సైల వరకు పదోన్నతి పొందిన వారిలో జి.వెంకన్న, ఎస్.సర్వేశ్, ఇ.శ్రీనివాస్, ఏ.సుధాకర్, బి.సుధాకర్, కె.వెంకన్న, బి.పీటర్, శైలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు నిబద్ధతతో, సమర్థవంతంగా ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.



గార్ల లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రతంలో పూజలు చేస్తున్న మహిళలు



మహబూబాబాద్ శ్రీమహాగాయత్రి దేవాలయం వరలక్ష్మి వ్రతం వేడుకలో పూజలు చేస్తున్న మహిళలు



మానుకోటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శ్రావణమాసం రెండో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి మహిళలు, యు వతులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని ఇళ్ల ల్లో కలషస్థాపన, కుంకుమార్చన, అష్టోత్తర కుంకుమార్చన పూజా కార్యక్రమాలు చేసి, వ్రతాలు నిర్వహించారు. ఆలయాలకు వెళ్లిన భక్తులకు అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అర్చకులు తాటిపాముల నరసింహమూర్తి, దుర్గాప్రసాద్, కౌశిక్ అమ్మవారికి నివేదన, శనగలు, పూర్ణాలు, పండ్లతో వాయినాలు సమర్పించుకున్నారు. ఈ వేడుకలో చౌడవరపు మోహన్‌రావు, మంజువాణి, ఇమ్మడి రవికుమార్-గీతారాణి, చౌడవరపు శేషగిరి-ఉషారాణి, శ్రీరాం రమణ, 200 మంది మహిళలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మేనకాశంతన్ రామరాజు నివాసంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతంలో స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సతీమణి, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ఉమా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ పార్వతీరామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రధానఅర్చకుడు రంగావఝ్ఝల సుధాకరశాస్త్రీ-సునితస్వగృహంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేపట్టారు. నర్సంపేట రోడ్డులోని శ్రీమహాగాయత్రీదేవి ఆలయంలో అర్చకులు వంకోజు జలేంద్రాచార్యుల వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

వివిధ మండలాల్లో..

● చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో మాజీ మంత్రి రెడ్యానాయక్ నివాసంలో వరలక్ష్మి వ్రతం వేడుకలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి రెడ్యా, కుటుంబసభ్యులు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలోని అయ్యగారు కోరుకొండ రాజులు నివాసంలో వ్రతం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

● మరిపెడ మునిసిపల్ కేంద్రంలో మహిళలు వరలక్ష్మి వ్రతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ జడ్పీటీసీలు గుడిపుడి మంజుల, తేజావత్ శారద పాల్గొన్నారు.

● డోర్నకల్‌లో షిరిడిసాయి మందిరం, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పూజలు చేశారు. మహిళలు నివాసాల్లో వ్రతాలు నిర్వహించుకొని మహిళలు ఒకరికొకరు వాయినాలు సమర్పించుకున్నారు.

● గార్ల లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని మహిళలు లక్ష్మీ అమ్మవారికి లక్ష్మీసహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి విజయలక్ష్మీ, కవిత, లక్ష్మీశ్రావణి, సంధ్య, రాణి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్ర సర్కార్

● సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సొంత ఏజెండాను అమలు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. మహబూబాబాద్ వివేకానంద సెంటర్‌లో రాజ్యాంగాన్ని ఉల్లంఘించడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో విచ్చలవిడిగా నకిలీ ఓటర్లను చేరుస్తూ, బీజేపీకి మేలు చేయడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం పని చేస్తుందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని కోరారు. మహారాష్ట్ర ఎన్నికల్లో 40 లక్షల ఓట్లు రహస్యంగా జోడించారని, బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తీసివేసి నకిలీ ఓట్లను చేర్పించారని ప్రజాస్వామ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. బీజేపీ మోసపూరిత విధానాన్ని విడనాడాలని లేని పక్షంలో పతనం తప్పదని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, దుడ్డెల రాంమూర్తి, బానోత్ సీతారాంనాయక్, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, చీపిరి యాకయ్య, శాగంటి భాగ్యమ్మ, తోట శ్రీనివాసు, ఎర్ర శ్రీను, వెంకన్న, మహేందర్, ఎమ్‌ఏ. రజాక్, ఉపేంద్ర పాల్గొన్నారు.



కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

అక్రమాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్

● డీఎస్పీ తిరుపతిరావు

కేసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : చట్టవ్యతిరేక పనులు చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని, రెండోసారి అక్రమాలకు పాల్పడితే ప్రివెంటీవ్ డిటెన్షన్(పీడీ) యాక్ట్‌ను ప్రయోగిస్తామని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు హెచ్చరించారు. కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని గిర్నీతండాలో శుక్రవారం తెల్లవారుజామున 70 మంది పోలీసులు ఇంటింటికీ గాలించి అక్రమంగా ఉన్న వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, వెయ్యి లీటర్ల బెల్లం పానకం, 50లీటర్ల గుడుంబా, సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, కొన్ని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.



గూడూరు అభయారణ్యంలో వికసించిన రాఖీ పుష్పాలు

అడవిలో వికసించిన రాఖీ పుష్పాలు

గూడూరు, ఆగస్టు (ఆంధ్రజ్యోతి) : గూడూరు అభయారణ్యంలో రాఖీ పుష్పాలు వికసించాయి. ఈ పుష్పాలు రాఖీపండుగ సమయంలో వికసించడం ద్వారా వీటికి రాఖీపుష్పాలుగా పిలుస్తారు. వీటినే కౌరవ, పాండవుల పుష్పాలుగా కూడా పిలుస్తారని నానుడి. ఈ పువ్వులు పాసిఫ్లోరా జాతికి చెందినవిగా అధికారులు చెబుతున్నారు. వీటిలో కొన్ని రాఖీలను పోలి ఉంటాయి. ఈ పువ్వులు అడవుల్లో, పేరటిలో, పొదరిల్లలో కన్పిస్తాయని అధికారులు చెబుతున్నారు. రక్షబంధన్ సందర్భంగా ఈ పువ్వులను బహుమతిగా అందించడం జరుగుతుంది.

ఓట్ల తొలగింపుపై సీపీఎం నిరసన

కేసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : బిహార్ రాష్ట్రంలో 65లక్షల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమంటూ కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు చాగంటి కిషన్ మాట్లాడుతూ ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆరోపించారు. పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, అల్బుగొండ సావిత్ర, నీరుటి జలెందర్, జల్లె జయరాజ్, సోమారపు ఎల్లయ్య, ఇస్లావత్ పతాని, కొమురయ్య పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు



మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో బాంబు, డాగ్‌స్క్వాడ్ తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

మహబూబాబాద్ క్రైం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రక్షాబంధన్ పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లలో టౌన్ పోలీసులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. టౌన్ ఇన్‌చార్జి సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, మదర్‌థెరిసా సెంటర్, శ్రీనివాస సెంటర్, నెహ్రూ సెంటర్‌తోపాటు రద్దీగల ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా డాగ్, బాంబుస్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఎస్సైలు టి ప్రశాంత్, శివ, అశోక్, మౌనిక, బాంబు స్క్వాడ్ సిబ్బంది అంజయ్య, అశోక్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది యాకయ్య ఉన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు అంబేద్కర్ కాలనీలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తితే ఆ ప్రాంత లైన్‌మెన్, ఏఈకి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంగీత, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, కాలనీవాసులు ఆవుల సతీష్, లింగయ్య, నాగేశ్వర్‌రావు, బాలాజీ, ప్రమీల, హైమ, సోమలక్ష్మి పాల్గొన్నారు.

రూ.లక్ష మాయం చేసిన సైబర్ నేరగాళ్లు

డోర్నకల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ ఫర్నిచర్ పంపిస్తామని ఆశచూపి ఓ యువకుడి అకౌంట్ నుంచి రూ.లక్షను సైబర్ నేరగాళ్లు మాయం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డోర్నకల్‌కు చెందిన ఆర్యన్‌జైన్ అనే యువకుడికి ఫేస్‌బుక్ అకౌంట్ ఉంది. ఆ పేస్‌బుక్ అకౌంట్ నుంచి ఓ వ్యక్తి తాను రిటైర్డ్ ఆర్మీ అధికారినని, తనవద్ద ఫర్నిచర్ ఉందని చెప్పి ఆ ఫర్నిచర్‌ను వీడియో ద్వారా యువకుడికి చూపించాడు. అంతేకాకుండా యువకుడికి తన ఐడీ, ఆధార్‌కార్డును ఫోన్ నెంబర్‌ను చూపించి నమ్మించాడు. దీంతో అతని మాటలు నమ్మిన యువకుడు ఆర్యన్‌జైన్ తన అకౌంట్, తన సోదరి అకౌంట్ నుంచి అతడికి పలు దఫాలుగా రూ. లక్ష వరకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయిన తర్వాత అతడిని ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. దీంతో తాను మోసపోయాయని గుర్తించిన ఆర్యన్ 1930కి ఫోన్ చేసి డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు రూ.28 వేలను హోల్డింగ్‌లో పెట్టించారు. యువకుడు ఆర్యన్‌జైన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డోర్నకల్ సీఐ రాజేష్ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అన్నారు. శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సౌకర్యం, ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ అందించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేసి పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 2025-28 సంవత్సరానికి తొర్రూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఇట్టి సోమారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎమ్‌డి.యాకూబ్, కోశాధికారిగా డి. వీరభద్రయ్య, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా మున్నూరు కోటయ్య, ఉపాధ్యక్షుడిగా పి.వినోద్ రెడ్డితో పాటు మరికొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. విశ్రాంత ఉద్యోగులు పద్మ, బాలాజి, చెన్నోజు విజయ్‌కుమార్, వెంకటనారాయణ, సోమన్న, మోహన్ రాజమ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైస నాగయ్య

ఏజన్సీలో ఎరువుల కొరత సృష్టించవద్దు

గంగారం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఏజన్సీ ప్రాంతాలైన గంగారం, కొత్తగూడ మండలాలలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో అన్నారు. శుక్రవారం గంగారం మండలంలో విస్తృతంగా పర్యటించి.. ఎరువుల షాపులను, వసతి గృహాలను ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గంగారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై చట్టపరమైన చర్యతీసుకుంటామన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారి అభ్యాసన సామర్థ్యాలను పెంచే విధంగా చదువులు చెప్పాలన్నారు. వసతి గృహాలలో శానిటేషన్ పనులు చేపట్టి మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రతీ వారం చిన్నారులకు వైద్యసేవలు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మునవర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కురవి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. కురవి, సీరోలు తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం సందర్శించి, భూభారతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈకేవైసీ పెండింగ్‌ను సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ గణేష్, ఆర్ఐ. నెల్లూరి రవి పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

డోర్నకల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : పుట్టింటికి వెళ్లొస్తానని చెప్పి, ఇంటి నుంచి వెళ్లిన వివాహిత అదృశ్యమైనట్లు డోర్నకల్ సీఐ రాజేష్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం. తోడేళ్లగూడెంకు చెందిన ఓ వివాహిత గురువారం తన పుట్టినిల్లు అమ్మపాలెంకు వెళ్లివస్తానని చెప్పి వెళ్లింది. అమ్మపాలెంకు చేరుకున్న తర్వాత తాను ఖమ్మం వెళ్తున్నాని చెప్పి తండ్రి ఫోన్‌ను తీసుకుని వెళ్లింది. అలా వెళ్లిన మహిళ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితుల ఇండ్లలో వాకబు చేశారు. ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో మహిళ తండ్రి ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

నెల్లికుదురు (తొర్రూరు రూరల్) (ఆంధ్రజ్యోతి) : విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భూక్యా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నెల్లికుదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం (ఎన్ఎస్ఎస్) ఆఫీసర్ మర్సకట్ల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథి నాగేశ్వరరావు పాల్గొని, మాట్లాడారు. దేశభవిష్యత్ యువతపైన ఆధారపడి ఉంటుందని, యువత చెడుమార్గాన పోకుండా సన్మార్గంలో పయనించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారానే నాయకత్వ లక్షణాలు, సమయపాలన, సానుకూల దృక్పథం, లక్ష్యసాధన సాధ్యపడుతుందన్నారు. విద్యార్థి దశలోనే ఎన్ఎస్ఎస్‌లో చేరి సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, బాబు, సతీష్, యాకన్న, సైదా, లక్ష్మణ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అజయ్, సలీం, అక్షయ్, కార్తీక్, మౌనిక, అక్షిత, ఐశ్వర్య పాల్గొన్నారు.

కొత్తపల్లిలో కార్డన్‌సెర్చ్

కొత్తగూడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడ మండలం కొత్తపల్లిలో శుక్రవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లలో నిల్వ చేసిన బెల్లంపానకం, సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు సీఐ సూర్యప్రకాశ్ తెలిపారు. కొత్తగూడ, గూడూరు, గంగారం ఎస్ఐలు రాజ్‌కుమార్, గిరిధర్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

కార్మికులకు ఆత్మీయ భరోసా అందించాలి

తొర్రూరు రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలను వెంటనే అందించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకె ఎంఎస్) జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం చెర్లపాలెం, చీకటాయపాలెం, కొమ్మనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను డిమాండ్ చేయకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి యాకయ్య, శ్రీను, సోమయ్య, లింగమూర్తి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

నెల్లికుదురు (తొర్రూరు రూరల్) (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ కార్మికులు, కూలీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం, వావిలాల గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జక్కుల యాకయ్య, ఈర్ల వెంకన్న, కావటి రమేష్, కేశవులు, రవీందర్, సైదులు పాల్గొన్నారు.

బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి



గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

మరిపెడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపిన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని సీపీఎం కార్యకర్తలు శుక్రవారం మరిపెడలోని గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా చీఫ్ ఎలక్షన్ కమీషన్ ఓటర్లను తొలగిస్తుండడం చట్ట విరుద్ధమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మరిపెడ మండల బాధ్యులు గుండగాని మధుసూదన్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు సోమన్న, బింగి మహేశ్, షరీఫ్, హరిబాబు, వెంకన్న, లాలయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత ప్రకారమే పిల్లల దత్తత

● జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి శిరీష

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : చట్టబద్ధత ప్రకారమే పిల్లలను దత్తతకు అవకాశం ఉంటుందని జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ శాఖ అధికారి శిరీష అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బాల రక్ష భవనంలో దత్తత తీసుకొనే తల్లిదండ్రులతో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టబద్ధత ద్వారానే పిల్లలకు సర్వహక్కులు ఉంటాయన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకొవాలి అనుకుంటే ఐసీఈఎస్ అధికారులను సంప్రదించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాలన్నారు. సీడబ్ల్యూసీ చైపర్సన్ నాగవాణి, నరేష్, వీరన్న, రమేష్, వెంకన్న, వెంకటేష్, సరోజ, సాయి ప్రభుత్వ పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా అనిల్



గూడూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన నల్లగొండ అనిల్ శుక్రవారం నియమితులయ్యారు. అనిల్ బీజేపీలో చురుకైన కార్యకర్తగా పని చేశారు. ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన సేవలను గుర్తించి ఆయనకు మాతృసంస్థ అయిన బీజేపీలో మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు అనిల్ చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

దుండగులా? బంధువులా??

(5వ పేజీ తరువాయి)

పని మనిషి వచ్చి చూడగా ఇంట్లో అన్నమ్మ మంచంపై నోటి నుంచి రక్తం కారుతూ కనిపించింది. ఆందోళన చెందిన ఆమె స్థానిక వారి బంధువులకు తెలపగా, వారు వచ్చి చూడగా తల్లి ఇంట్లో మంచంపై, ఆమె కుమార్తె బయట చెట్టు వద్ద రక్తపు మడుగులో చనిపోయి కనిపించారు. ఘటనా స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ శ్రీనివాస్‌కుమార్, జఫర్‌గడ్ ఎస్ఐ బానోత్ రాంచరణ్‌నాయక్ పోలీసులతో చేరుకుని మృతదేహాలను, ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్స్, క్లూస్ టీం చేరుకుని ఘటనా స్థలిని పరిశీలించి వేలిముద్రలు, రక్తపు నమూనాలను సేకరించారు.

మిస్టరీగా మారిన హత్యలు..

తల్లీకూతుళ్ల హత్యకు గురవడం మిస్టరీగా మారింది. దుండగులు వారిని చంపడానికి గల కారణాలు తెలియరావడం లేదు. ఇంట్లో బంగారు గొలుసులు, హతురాలి ఒంటిపై చెవి కమ్మలు, చేతి బంగారు గాజులు అలాగే ఉండడంతో నగలు, నగదు కోసం హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. అయితే భూమి, ఆస్తి కోసం ఎవరైనా ఈ ఘాతుకానికి పాల్పడ్డారా..? అన్న కోణంలో ఆరా తీస్తున్నారు. రాణి పేరిట ఉన్న భూమి విలువ రూ.కోటిన్నర వరకు ఉంటుందని చెబుతున్నారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.